

నర్సంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు





నర్సంపేటరూరల్ : మండలంలోని భాంజీపేటలో బతుకమ్మ ఆడుతున్న ఆడబిడ్డలు, నర్సంపేటలో...



నర్సంపేటలో ఎర్రకోట సెట్టింగ్

# వెళ్లిరావమ్మా..!

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఆటపాటలతో సందడి చేసిన ఆడబిడ్డలు
- డీజే పాటలకు స్టెప్పులేసిన యువతులు
- నియోజకవర్గ వ్యాప్తంగా కార్యక్రమాలు

నమస్తే నెట్‌వర్క్: ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు మహిళలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు ఆదివారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఆడబిడ్డలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయమే మహిళలు తీరొక్క పూలను సేకరించారు. అనంతరం ఇళ్లలో బతుకమ్మలను అందంగా, ఆకర్శణీయంగా పేర్చి దేవుళ్ల ఎదుట ఉంచి కుటుంబ సమేతంగా గౌరీపూజ చేశారు. సాయంత్రం వేళ.. ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తులు ధరించి గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన ఆట స్థలాల వద్దకు చేరుకున్నారు. బతుకమ్మలను ఒకచోట చేర్చి మహిళలు సామూహికంగా చుట్టూ తిరుగుతూ కోలాటం ఆడుతూ.. బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. రాత్రి వరకు ఆడిపాడిన అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తర్వాత ముత్తయిదవులు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని ఆనందోత్సాహాల మధ్య ఇండ్లకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలోని అంగడి మైదానంలో ఫ్లడ్ లైట్లు, విద్యుత్ వెలుగుల మధ్య బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే, నర్సంపేట మండలవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. చెన్నారావుపేట మండలంలో ఆడబిడ్డలు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. నెక్కొండ మండలంలో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను సంబురంగా నిర్వహించారు. నల్లబెల్లి మండలంలో మహిళలు అత్యంత వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఖానాపురం మండలవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు వైభవంగా నిర్వహించారు.



చెన్నారావుపేట: మండలకేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నెక్కొండ: మండలకేంద్రంలో చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



నర్సంపేటలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



నల్లబెల్లి: మండలకేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఖానాపురంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు

## 'పెద్దిని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలి'

దుగ్గొండి, అక్టోబర్ 22: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు యూత్ సభ్యులు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని శివాజీనగర్, గుడ్డేలుగులపల్లిలో ఆదివారం యూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.

### పెద్ది గెలుపు కోసం కష్టపడాలి

ఖానాపురం/నర్సంపేటరూరల్/నల్లబెల్లి: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. బాలుతండాలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దన్నారు. అలాగే, నర్సంపేట మండలంలోని గుర్రాలగండిరాజపల్లిలో యూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలని కోరారు. నల్లబెల్లి మండలం కన్నారావుపేటలో గ్రామ అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్యాక్స్ చైర్మన్ మురళీధర్‌రావు పాల్గొని మాట్లాడారు.



నర్సంపేటరూరల్: నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నర్సంపేటరూరల్/నల్లబెల్లి, అక్టోబర్ 22: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ అన్నారు. సర్వాపురంలో నర్సంపేట డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, నాయకులు కిషన్, దుష్యంత్‌రెడ్డి, చరణ్, రాజు, రమేశ్, విక్రం పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లెలో మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారంగపాణి హాజరై ప్రారంభించారు. ప్యాక్స్ చైర్మన్ కన్వీనర్ మురళీధర్‌రావు, సర్పంచ్ పూల్‌సింగ్ పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Wardhannapet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Kanjarla Nagamani W/o Madhu Resident of H.No. 6-106, SC Colony, Wardhannapet Mandal of Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట గారి పరిధి, జిల్లా పరిషత్ వరంగల్, మండలం మరియు మండల పరిషత్ వర్ధన్నపేట, గ్రామం మరియు పురపాలక సంఘం వర్ధన్నపేటలోని పురపాలక సంఘం ఇ.నెం. 6-101 నకు సంబంధించిన ఖాళీ స్థలం 93.00 చ.గ.లు సరియగు 77.75 చ.మీ.లు మరియు ఇందులో నిర్మింపబడిన బెంగుళూర్ పైకప్పు గృహము కట్టుబడి విస్తీర్ణం 245.00 చ.ఫీ. గృహమునకు గల హద్దులు తూర్పు: తుమ్మల ఎల్లయ్య మరియు చీటూరి రాములు గార్ల ఇల్లు, పడమర: కంజర్ల శంకరయ్య గారి ఇల్లు, ఉత్తరం: తుమ్మల బాబు గారి ఇల్లు మరియు కంజర్ల శంకరయ్య మరియు గట్టయ్య గార్ల ఖాళీ స్థలం, దక్షిణం: పురపాలక సంఘం రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Badavath Mahesh S/o Badavath Dharma Resident of H.No. 3-4, Gangadevi Thanda, Venkatapur, Nekkonda(M), Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలోని, జిల్లా పరిషత్, వరంగల్లు, మండల పరిషత్తు నెక్కొండ, రెవెన్యూ గ్రామం: వెంకటాపురం/గ్రామ పంచాయతీ వెంకటాపురంలో వార్డు నెం.3లో ఇ.నెం. 3-4 గల ఆర్.సి.సి. కొప్పుతో నున్న ఇల్లు మరియు ఇంటికి చెందిన ఖాళీస్థలంతో యుక్తంగా మొత్తం విస్తీర్ణం: 296.11 చ.గ.లు, సరియగు 247.58 చ.మీ.లు ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 549 చ.ఫీ.లు గల దానికి హద్దులు ఉత్తరం: బాదావత్ శ్రీను గారి ఇల్లు, దక్షిణం: బాదావత్ సురేష్ గారి ఇల్లు, తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్, పడమర: భూక్య రామోజి గారి ఖాళీ స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARANGAL-2 Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **1)KANTHETI RAVIKANTH, S/O. VISHWANATH, 2) KANTHETI VISHWANATH, S/O. SAMBAIAH,** Resident of L.B. Nagar, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 (Five) Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

**Item No.1)** Open plot No.1 in Sy. No. 328 to an extent of 161.00 Sq.Yards or 134.61 Sq.Mtrs., situated at Machapoor Village, Geesugonda Mandal of Warangal District within the limits of Grampanchayath Machapur Village and SRO Warangal Rural is bounded by:

East: 18 ft. wide Road, West: Land of Balakrishna, North: Land of K.Yadagiri, South: Plot No. 2 of K.Vishwanath.

**Item No.2)** Open plot No.6 in Sy. No. 328 to an extent of 169.00 Sq.Yards or 141.30 Sq.Mtrs., situated at Machapoor Village, Geesugonda Mandal of Warangal District within the limits of Grampanchayath Machapur Village and SRO Warangal Rural is bounded by:

East: 18 ft. wide Road, West: Land of T. Balakrishna, North: Plot No.5, South: Land of M.Chandraiah.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Bourishetty Sunitha W/o Ramesh Resident of H.No. 18-5-294, Thotlawada, Karimabad, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing RCC Roof House with open place bearing Greater Warangal Municipal Corporation H.No. 20-9-108, admeasuring 125.66 Sq.yds or 105.00 Sq.mts situated at Middile Fort, Fort Warangal, Warangal City & District, is within the limits of Greater Warangal Municipal Corporation and within the jurisdiction of Registration District Warangal and Sub-District/Sub-Registrar Warangal Fort and bounded as under East: H.No. 20-9-107 of M. Ravinder, West: H.No. 20-9-109 of P. Chinna Yellaiah, North: Open Place of B. Sunitha and Open Place of Muppa Rama, South: C.C. Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Narsampet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Jinukala Vijaya W/o Ashok Resident of H.No. 5-49a/1, Ramavaram (V), Narsampet (M), Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలోని, జిల్లా పరిషత్, వరంగల్లు, మండల పరిషత్తు నర్సంపేట, గ్రామ పంచాయతీ రామవరం, రెవెన్యూ గ్రామం: రామవరం, రామవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఇ.నెం. 5-49a1 గల ఆర్.సి.సి. కప్పుతోనున్న ఇల్లు & ఇంటికి చెందిన ఖాళీస్థలంతో యుక్తంగా మొత్తం విస్తీర్ణం 311.11 చ.గ.లు సమము 260.12 చ.మీ.లు, ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 345 చ.ఫీ.లు గల దానికి హద్దులు ఉత్తరం: జినుకల సాంబయ్య గారి ఇల్లు, దక్షిణం: జినుకల ఉప్పలయ్య గారి ఇల్లు, తూర్పు: పొత్తుల దారి, పడమర: జినుకల అశోక్ గారి ఖాళీస్థలం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117